# లవ్ స్టోరీ

## కాంతిహీన

బంధుమిత్రుల, ఆహ్వానితుల సమక్షంలో బాగా జరిగింది పెళ్ళి. చదివింపులయినాక ధనంజయనీ, మాలతినీ కుర్చీల్లో కూర్చోపెట్టారు. ముందిద్దరినీ ఒక ఫోటో తీశాడు ఫోటోగ్రాఫర్. తర్వాత బంధువులతోటే, స్నేహితులతోటే ఫోటోలు తీయించుకున్నాక ధనంజయ స్నేహితుడు కేదారనాథ్ ధనంజయ చెవిలో ఏమిటో చెప్పాడు. దానికి సమ్మతించనట్లు తల అడ్డంగా వూపాడు ధనంజయ.

అదే మాటని మాలతి చెవిలో చెప్పాడు కేదారనాథ్. చిరునవ్వులు చిందించిందామె. ఫోటోగ్రాఫర్ దగ్గర్నుంచి కెమెరా తీసుకున్నాడు కేదారనాథ్.

అక్కడ వున్న వాళ్ళంతా చూస్తూనే వున్నారు ఈ తతంగాన్ని. ఏమీ అర్థం కాకుండా వుంది వాళ్ళకి.

ఎవరూ వూహించలేదు ధనంజయ కూడా. మాలతి తలని ధనంజయ వేపుగా జరిపి అతడి చెంపని ముద్దుపెట్టుకుంది. సరిగ్గా అదే క్షణంలో కేదారనాథ్ చేతిలోని కెమెరా 'క్లిక్' మంది.

పది మందీ పెళ్ళికూతురి సాహసానికి ఆశ్చర్యంతో చూస్తూండిపోయారు. ధనంజయకి సిగ్గుతో ముఖం పాలిపోయింది.

***

"సిగ్గుతో చచ్చిపోయాను అంతమందిలో" అంటున్నాడు ధనంజయ శోభనం గదిలో.

"ఎందుకేం?" అతడి మెడ చుట్టూ చేతులు బిగించి అడిగింది మాలతి.

"ఏమనుకుంటారు అక్కడున్న వాళ్ళంతా ... అంతా అదిరిపోయారు తెలుసా.అంతమందీ"

"ఏమన్నా అనుకోనీ. అదిరిపోవడమెందుకు? నువ్వు నా వాడివి. నేను నీ దాన్ని. ముద్దు పెట్టుకుంటే తప్పా!"

మెడ మీద ముద్దు పెట్టుకుంది.

"అంతమందిలో పెట్టుకోడమే ..."

"అంతమందీ ... అంతమందీ ... ఎవరు వాళ్ళు?"

"నీ కట్టాగే వుంటుంది. నాకు మహా భయం."

"అవును! మీ స్నేహితుడు చెప్పినప్పుడే ఆ సంగతి తెలిసింది!"

"నిజమే! నాకు భయమే! శృంగారం బయటి వాళ్ళ కంట పడటమన్న సంగతే నాకు భయం పుట్టిస్తుంది."

"శృంగారం కోసమా నేను ముద్దు పెట్టుకుంది. అట్లా ఫోటో తీయించుకుని చూసుకోవాలని" అంది అతడ్ని తోసేస్తూ.

"దూరంగా జరుగుతావేం ... సరే ... యిక్కడ చూపించు నీ ప్రతాపం" అంటూ ఆమెని కావలించుకుని పెదాల్ని అందుకున్నాడు.

గదిలో వెలుతురు డిమ్ అయిపోయింది.

***

సముద్రం ఒడ్డుకి పోయారు నాలుగు జంటలు, పిక్నిక్‌కని. సాయంత్రం కాదు, సూర్యుడింకా వుదయించలేదు.

అప్పటికే బెస్తవాళ్ళు పడవల్లో సముద్రంలోకి పోయారు. వెంట తెచ్చిన సామానంతా ఎడ్ల బండి మీంచి దించుకున్నారు, బండి వాడి సాయంతో.

సముద్ర కెరటాలని చూస్తూ నిల్చున్నారు కొంతసేపు.

"ఎంత అందంగా వుంది సముద్రం?" అంది మాలతి.

అవునన్నట్లు తలూపారంతా.

"స్నానం" అన్నాడు కేదారనాథ్.

అంతా నడిచారు సముద్రంలోకి.

"లోపలికి పోకండి. గుంటలున్నాయి" అని అరిచాడు బండివాడు ఎడ్లని చెట్టుకి కట్టేస్తూ.

ఒకరి భుజాలొకరు పట్టుకుని మునిగారు ధనంజయ, మాలతి. మిగతా వాళ్ళు కూడా మునిగారు.

ముక్కులోకి, నోట్లోకి నీళ్ళుపోయి ఉక్కిరిబిక్కిరయ్యింది మాలతి.

నీళ్ళలోంచి తలని గభాల్న పైకి లేపింది. గుండెల్నిండా వూపిరి పీల్చుకుంది.

"ఎంత వుప్పగా వున్నాయి నీళ్ళు" అంది.

"అంతే. సముద్రం నీళ్ళు" అన్నాడు ధనంజయ.

బయటికొచ్చేశారు. ఆడవాళ్ళ బట్టలన్నీ తడిసిపోవడం చేత వొంటి కతుక్కుపోయాయి.

భార్య అందాలని తనే కాకుండా తన స్నేహితులు కూడా గమనిస్తున్నారని గ్రహించి కుంచించుకుపోయాడు ధనంజయ. ఆమె కేవలం తనకి మాత్రమే స్వంతం. ఆమె అందం, యవ్వనం, శరీరం అంతా తనవే. ఇంకొకరు వాటిని తలపనైనా తలచకూడదు – ధనంజయ నమ్మకం ఇది. కానీ ఇప్పుడు ...

ఓ సంగతి మరచాడు ధనంజయ. తన స్నేహితుల భార్యలని, తడి బట్టల్లోని వాళ్ళ వొంటిని చూసి పరవశత్వం పొందాడు. ఈ విషయం మాత్రం అతడు ఒప్పుకోడు బయటికి.

ఆడవాళ్ళు చెట్ల చాటుకి పోయి బట్టలిప్పేసి వొంటిని ఆరబెట్టుకుని, పొడి బట్టలు కట్టుకున్నారు.

ఎవరూ బండి వాడి గురించి ఆలోచించలా. గుబురుగా వున్న చెట్టెక్కి వాడు ఆడవాళ్ళు బట్టలిప్పుకుని వొంటిని ఆరబెట్టుకుంటుంటే తన్మయత్వంతో చూస్తూ కూర్చున్నాడు. అంత సుకుమారంగా, కందిపోయేట్టు వుండే చర్మంతో వున్న ఆడవాళ్ళని బట్టల్లేకుండా చూడటం అదే మొదటిసారి అతడికి. పెదాలు తడుపుకుంటూ వుండిపోయాడు, వాళ్ళు బట్టలు వేసుకునే దాకా.

ఒడ్డుకి వొచ్చారు ఆడవాళ్ళు. ఈ లోపల మగాళ్ళు కూడా బట్టలు మార్చేసుకున్నారు.

సూర్యుడు సముద్రంలోంచి వొస్తున్నట్లుగా ఉదయిస్తుంటే అద్భుతంలా చూస్తుండిపోయింది మాలతి. తను రోజూ చూసే సూర్యోదయానికీ, ఇప్పటి సూర్యోదయానికీ గల తేడాని స్పష్టంగా తెలుసుకుందామె. ఎప్పుడూ చూసే సూర్యోదయంలో ఆమెకి అందం తెలిసేది కాదు. ఇప్పుడు మాత్రం ... ఎర్రటి సూర్యబింబం కొంచెం కొంచెంగా సముద్రంలోంచి వొస్తున్నట్లుగా భ్రాంతి కలగజేస్తూ... కళ్ళ విందుగా ... హృదయానికి అంతులేని ఆనందాన్ని, అనుభూతిని కలగజేస్తూ ... వుదయించాడు సూర్యుడు.

ఆడవాళ్ళు వంట పనికుపక్రమించారు. బండి వాడు వాళ్ళకి సహాయకుడు. అందమైన వాళ్ళకి

బి.యజ్ఞమూర్తి
S/o కోటి నాగేశ్వరరావు
ముద్దివారి వీధి
లాయిమర్లిపేట
వేటపాలెం (పోస్ట్)
523 187

సహాయం చేయడంలో వాళ్ళ సామీప్యం ఆ బండి వాడికి మహానందాన్ని కలిగిస్తూ వుంది.

నలుగురు మగవాళ్ళూ ప్లేయింగ్ కార్డ్స్ ఆడుతూ కూర్చున్నారు.

వంటయినాక మగవాళ్ళు ఆట ఎత్తేశారు. ఆడవాళ్ళు వాళ్ళతో పాటు కూర్చున్నారు.

"నలుగురం కలిసి ఇట్లా ఆనందం పంచుకోవడం నాకు ఉత్సాహాన్నీ, ఉల్లాసాన్నీ కలిగిస్తూ వుంది" అంది రజని. ఆమె కేదారనాథ్ భార్య.

"అవును" అన్నాడు ఓ స్నేహితుడు, భార్య తల వెంట్రుకలు మొహం మీద తారట్లాడుతూ వుంటే వాటి వాసనని ఆఘ్రాణిస్తూ.

"మళ్ళీ రేపట్నుంచి రొటీన్‌లోకి పడిపోతామని తలచుకుంటూ వుంటేనే దిగులేస్తుంది" అంది మాలతి, ధనంజయ భుజం మీద తల వాలుస్తూ.

"ఆ రొటీన్ నుంచి ఒక్క రోజయినా బయటపడాలంటే వారానికి, ఇట్లా ఏదో వొక ఆనందాన్ని మనం కల్పించుకోవాలి" అన్నాడు కేదారనాథ్.



అంతా అందుకు సరేనన్నారు.

మాలతి సముద్రం వొంక చూసింది. సూర్య కిరణాలు నీటి మీద పడి ప్రతిఫలిస్తూవుండటం చేత ఎక్కువసేపు చూడలేకపోయింది.

"అమ్మో!" అంటూ అరిచింది రజని, వేలు చూపిస్తూ.

అటు చూస్తే యెండ్రి వొకటి ఆమె వేపుగా వొస్తూ కనిపించింది.

"యెండ్రి" అన్నాడు కేదారనాథ్.

ఓ స్నేహితుడు దాన్ని లాఘవంగా కొండి తగలకుండా పట్టుకుని విసిరేశాడు నీళ్ళలోకి.

"చీటీల ఆట ఆడదాం" అన్నాడు ఇంకో స్నేహితుడు.

వైట్ పేపర్ తీసుకుని ఎనిమిది చీటీలు చేసి ఒక్కొక్కరు ఒక్కో చీటీలో తమకు ఎట్లా తోస్తే అట్లా రాసి మడిచారు.

అన్నిటినీ కలిపేసి గుప్పెట్లో పెట్టుకుని ఇక ది లించి కింద వేసింది ఒకామె. తలొకటీ తీసుకున్నారు.

కేదారనాథ్ తన చీటీ తెరిచాడు. పది రకాల గవ్వలు ఏరాలని వుంది. చదివి వినిపించాడు. ధనంజయకి ఒడ్డున ఐదు నిమిషాల పాటు పరిగెత్తాలని వొచ్చింది. రజని వొంతు డాన్స్ చేయడం, ఇట్లా ఒక్కొక్కరికి ఒక్కొక్కటి వచ్చాయి.

మాలతి తన చీటీ చూసుకుని ధనంజయవేపు చూసింది. అతడి బుగ్గలు పాలిపోయి వున్నాయి. తను రాసింది తన భార్యకి వొస్తుందని అతనూహించలేదు.

మాలతి చదివింది. "ప్రతి వొక్కరి అర చేతిలో ముద్దు పెట్టుకోవాలి!"

రజని చప్పట్లు కొట్టింది. ధనంజయ తప్ప మిగతా ముగ్గురూ ఉత్సాహంగా, ఆనందంగా మాలతి వంక చూస్తూవున్నారు. ధనంజయ చూపుల్ని లెక్క చేయకుండా అందరి చేతిమీదా ముద్దు లిచ్చింది.

ఆవేళ్టి ప్రోగ్రాం అంతా బాధామయమయింది ధనంజయకి. తిండిలో గానీ, చర్చల్లో కానీ అతడు మనసు నిలపలేకపోయినాడు.

***

"వొస్తే మాత్రం పెట్టేయడమేనా?" అరిచాడు ఇంటికి పోగానే ధనంజయ.

"ఆట అన్నాక ఆటే" స్థిరంగా చెప్పింది మాలతి.

ధనంజయకి తన మీద తనకే కోపంగా వుంది. అసలు తప్పు తనదే అవడం చేత గట్టిగా అడగలేక పోతున్నాడు మాలతిని. వాదనలో ఎప్పుడూ మాలతిదే పైచేయి అవుతూ వుండడం అతడికి ఉక్రోషాన్ని కలిగిస్తూ వుంది.

ఆ ఉక్రోషంతోనే పోయి మంచం మీద కూర్చుని షర్టు విప్పదీసి అవతలకి విసిరేసి ... పడుకొని కళ్ళు మూసుకున్నాడు. అసహనం ఆక్రమించుకోవడం చేత జుట్టుని చిందర వందరగా చేసుకున్నాడు.

మాలతి వొచ్చి అతడి అసహాయతని గ్రహించింది. మంచం మీద కూర్చుని ముఖం వంక చూస్తూ అతడి జుట్టులో వేళ్ళు పోనిచ్చి "ధనూ" అంటూ చెవి వద్ద పిలిచింది.

ఆమె చేతిని గట్టిగా పట్టుకొని "నేను భరించలేను మాలా! అట్లా నువ్వు చేస్తుంటే! నువ్వు నా దానివి. అంతే!" అంటూ చిన్న పిల్లాడిలా ఆమె వొళ్ళో తల దాచుకున్నాడు.

ఆమె మవునంగా వుండిపోయింది కొన్ని నిమిషాల దాకా. ఎట్లా అతణ్ణి మార్చడమో తెలీకుండా వుందామెకి. తన విషయంలోనే అతడు స్వార్థపరుడిలా ప్రవర్తిస్తున్నాడు. తన హృదయాన్ని కట్టడి చేయాలని ప్రయత్నిస్తూ వున్నాడు ఓడిపోతున్నాడు.

అతడు ఆమె వొళ్ళోంచి తల బయటికి తీసి ఆమె వొంక దీనంగా చూస్తూ "నా మాట వినవా" అన్నాడు.

"నువ్వు క్రూరుడివి ధనూ" అందీ.

"మాలా" అన్నాడు వొణికిపోతూ.

"అవును. నిన్ను ప్రేమించాను హృదయంనిండా. కానీ నా ప్రేమనే అర్థం చేసుకోలేక పోతున్నావు" అంది.

అతడికి మాటలే దొరక్కుండా పోయాయి. ఆమె వొంక భయపడిన వాడికి మల్లే చూస్తూ వుండిపోయాడు.

"నీకు వచ్చినట్లు నేను చేయాలి. నేనేం చేసినా నీ ఆనందం కోసమే చేయాలి. ఇంకొరితోటి నా సాన్నిహిత్యాన్ని తట్టుకోలేవు. నా హృదయం తోటి నీకు పనిలేదు" అంది ఎట్లాంటి భావమూ లేకుండా.

"వొద్దు మాలా! నా బలహీనత్వం నాకు తెలుసు. ఎన్నిసార్లో దాన్ని జయించాలని ప్రయత్నించాను. సాధ్యం కాకుండా వుంది. మళ్ళీ నా బలహీనత్వాన్ని గుర్తు చేయకు" అని ఆమెని కావలించుకున్నాడు గట్టిగా.

ఆమెలో ఎట్లాంటి స్పందనా లేదు. ★

## జోక్స్

### రెండు

"నన్ను పెళ్ళి చేసుకోవాలు... నీ కోసం కొండమీది కోతిని తెమ్మన్నా తెస్తాను" వెంకటలక్ష్మితో అన్నాడు మారుతి.

"అప్పుడు రెండు కోతులతో నేనెక్కడ వేగేది?" విరాగ్గా అంది వెంకటలక్ష్మి.

### ఎంతవరకూ?

"మీ పక్కింటి పార్వతిని ప్రేమిస్తున్నావటగా? ఎంతవరకూ వచ్చిందిమీ ప్రేమ" అడిగాడు ఆ ఊరి పోస్ట్‌మేన్.

"ఇప్పుడు నీదాకా వచ్చిందిగా ... తెలుస్తుందిలే వూరంతా..."

### కీహోల్

"ఇలా ఎన్నిసార్లు తప్పతావే? ఇంతకీ వాడెవడో చెప్పు తల్లీ" తల్లి బతిమలాడింది.

"తెలీదు. ఆయన ముక్కు మొఖం కూడా తెలీదు.

ఎప్పుడూ పొడవైన గడ్డం మీసాలతో వుండేవారు" ఆనవాలు చెప్పింది గీత.

### ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకోబోతున్నాడు మారుతి.

'ఎందుకు?' అడిగాడు స్నేహితుడు అజిత్.

"నా భార్య నా మిత్రునితో లేచిపోయింది" చెప్పాడు మారుతి.

"అయితే చావడం దేనికి?" అడిగాడు అజిత్.

"అప్పు ఇచ్చే మిత్రుడు దూరమయ్యాడన్న బాధ భరించలేక..." చెప్పాడు మారుతి.

### దయ్యం

"మీకు దయ్యాల మీద నమ్మకం వుందా...?" అడిగాడు సంజయ్.

"లేదు"

"ఎందుకని...?"

"నాకు ఇంకా పెళ్ళి కాలేదు" చెప్పాడు సునిల్.

— గుండా అవినాష్
గరిడేపల్లి

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్